క్లుప్తంగా

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించండి



ప్రచారంలో పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి కోరారు. పట్టణంలోని సన్యాసి మఠంలో శనివారం ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. టీడీపీ నాయకుల బూటకపు హామీలను నమ్మొద్దని ప్రజలను కోరారు. తాడిపత్రిలో టీడీపీ నాయకుల మాటల్లో మాత్రమే అభివృద్ధి కనిపిస్తోందన్నారు. నిజమైన అభివృద్ధి మరింత జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు.

జగన్‌ను మళ్లీ సీం చేసుకుందాం



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మైనార్టీ నాయకుడు ఫయాజ్‌బాషా

తాడిపత్రి: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మైనార్టీ నాయకుడు, వైఎస్సార్‌సీపీ 2 వ వార్డు కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్‌బాషాను కోరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి మద్దతుగా శనివారం ఆయన తాడిపత్రి పట్టణంలోని రామచంద్రలాడ్జి, ప్రసాద్ హాస్పిటల్, ఆంజనేయస్వామి విగ్రహం, ఆంధ్రా బ్యాంక్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేలా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎంపీగా శంకర్‌నారాయణను గెలిపించాలన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి



ఓటు అడుగుతున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురాలంటే ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి కోరారు. పట్టణంలోని టైలర్స్ కాలనీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు చేస్తున్న మతిభ్రమించిన రాజకీయాల వల్ల రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయన్నారు. అధికారం కోసం టీడీపీ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. వారి పనికిరాని హామీలను పట్టించుకోవద్దని కోరారు.

టీడీపీకి బుద్ధి చెబుదాం



షేక్‌పల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ వెంకటరామిరెడ్డి

పెద్దపప్పూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి టీడీపీకి బుద్ధి చెబుదామని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని సోమనపల్లి, ధర్మాపురం, షేక్‌పల్లి, నారాపురం, నామనాంకపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎంపీగా శంకర్ నారాయణ, ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీలు అరిల్‌కుమార్‌రెడ్డి, నారాయణ, సర్పంచు నొస్సం అశ్వని, మాదినేని రమేష్‌నాయుడు, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, యూత్ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, నామనాంకపల్లి రఘునాథ రెడ్డి, లాల్‌శేఖర్ రెడ్డి, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు



సి.బండమీదపల్లిలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటశివారెడ్డి

శింగనమల: ఎన్నికల నేపథ్యంలో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వెంకటశివారెడ్డి హెచ్చరించారు. మండలంలోని సి.బండమీదపల్లిలో డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఓటును వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ఘర్షణలకు ప్రేరేపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్‌ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం

- ప్రతి పక్షాలను తరిమి కొడదాం
- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ
- విజయోత్సవ ర్యాలీలా వైఎస్సార్‌సీపీ ప్రచారం





నార్పలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా, మహాలక్ష్మి శ్రీనివాస్.

నార్పల: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రతిపక్షాలను తరిమి కొడదామని శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ పిలుపునిచ్చారు. శనివారం వారు మండల కేంద్రంలోని రామస్వామివీధి, అంబేడ్కర్‌నగర్, చౌడమ్మ కట్ట, ఆంజనేయస్వామి వీధి, పోతులయ్యకట్ట, గవ్వలవీధి, కోటవీధి, చింతవనం కొట్టాల, సుల్తాన్‌పేట, గారబావి కొట్టాల, చర్చ్ కాలనీ, ఉద్దిబావిచేను కాలనీల్లో ప్రచారం చేశారు. వారితో పాటు ఉమ్మడి జిల్లాల డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ రాగే పరుశురాం, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, శింగనమల నియోజకవర్గ పరిశీలకుడు రమేష్‌రెడ్డి హాజరయ్యారు. వారు ఆయా కాలనీల్లోకి రాగానే కార్యకర్తలు, ప్రజలు బాణసంచా కాలుస్తూ డప్పు, వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారమా లేక విజయోత్సవ ర్యాలీనా అన్న విధంగాభారీ జనసంద్రం మధ్య ప్రచారం సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ మాట్లాడుతూ టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్టేనన్నారు. చంద్రబాబు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే టీడీపీ నాయకులను నమ్మొద్దన్నారు. టీడీపీ ఎన్నికల సమయంలో హామీలివ్వడం, గెలిచిన తరువాత విస్మరించడం గతంలో చూశామన్నారు. ప్రస్తుతం అమలయ్యే సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే జగనన్నతోనే సాధ్యమన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చేసిందన్నారు. జగనన్న ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు వందశాతం నెరవేర్చిన గొప్ప నాయకుడన్నారు. మంచి చేసే జగనన్న ప్రభుత్వానికి అండగా ఉందామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంస్‌ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, జెడ్పీ వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, సర్పంచు మస్నీల సుప్రియ, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్, మాజీ సర్పంచు ఖాదర్‌వలిఖాన్, నాయకులు బాలనాగి శీనా, దాడితోట బాషా, భూషన్‌రెడ్డి, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి, చికెన్ గోపాల్, శంకర్ పాల్గొన్నారు.



నార్పలలో భారీ జన సందోహం మధ్య ప్రచారం చేస్తున్న అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ

ఎమ్మెల్యే పెద్దారెడ్డితో సాంబ భేటీ



పెద్దారెడ్డితో మాట్లాడుతున్న సాంబశివారెడ్డి

తాడిపత్రిరూరల్: స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో శనివారం రాష్ట్ర విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి సమావేశమయ్యారు. యల్లనూరు మండలంలో శింగనమల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రచారంలో ఆయా గ్రామాల్లోని నాయకులు పాల్గొనడంపై వీరు చర్చించారు. యల్లనూరు మండలం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సొంత మండలం కావడంతో ఆయనకు మంచి పట్టు ఉంది. ఈ క్రమంలో ఎమ్మెల్యేతో ఆయన సమావేశమయ్యారు.

నేడు వీరా ఎన్నికల ప్రచారం

శింగనమల: మండలంలోని గుమ్మేపల్లి, ఏకులనాగేపల్లి, కల్లుమడి, తరిమెల గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ శనివారం తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు , సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ విభాగ నాయకులు, అభిమానులు తరలిరావాలని ఆయన కోరారు.

వలంటీర్ల రాజీనామా

పుట్లూరు: మండలంలోని కోమటికుంట్ల, దోశలేడు గ్రామాలకు చెందిన వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. కోమటికుంట్లకు చెందిన తొమ్మిది మంది, దోశలేడుకు చెందిన ఆరుగురు వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ దస్తగిరికి అందజేశారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

సీఎం జగన్‌తోనే పేదల సంక్షేమం



తాడిపత్రి మండలం బందర్లపల్లెలో ఓటు అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి



యాడికి మండలం వెంగన్నపల్లెలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి

తాడిపత్రిటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని వైఎస్సీర్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బందర్లపల్లెలో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చంద్రబాబు హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. వైఎస్సార్‌సీపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, ఆలూరు రామేశ్వరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్ సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంగన్నపల్లె, పుప్పాల తండా గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌తోనేతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. అలాగే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తాడిపత్రి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని, అనంతపురం ఎంపీగా శంకర్ నారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు భోగాతి బ్రహ్మానంద రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజారెడ్డి, లక్ష్మీనాథ రెడ్డి, తండా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి



చిన్నపొడమలలోని పోలింగ్ కేంద్రం వద్ద సిబ్బందితో మాట్లాడుతున్న మేఘ స్వరూప్

తాడిపత్రి: ఈ నెల 13న జరగబోయే ఎన్నికలకు సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలకు కల్పించాలని అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ ఆదేశించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఆయన శనివారం తాడిపత్రి మండలంలోని చిన్నపొడమల, పెద్దపొడమల గ్రామాల్లోని 154, 155, 144, 145 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలకు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఆంజనేయులును ఆదేశించారు. అనంతరం తాడిపత్రి ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం



బీకేఎస్‌లో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ భాస్కర్, నాయకులు

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమని జెడ్పీటీసీ భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌ను సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, సర్పంచ్ పార్వతి, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, కొండమ్మ, పూల రంగనాథ్, చేపల రమణ, సాయి, చంద్రమోహన్, లింగ ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు 404 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు



బీకేఎస్‌లో ఓటు వినియోగం కోసం క్యూ కట్టిన ఉద్యోగులు

తాడిపత్రి: ఎన్నికల విధుల్లో ఉన్న 404 మంది ఉద్యోగులు రెండో రోజు శనివారం పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకున్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ సిబ్బందితో పాటు అందుకు సహకరించే ఉద్యోగేతర సిబ్బందికి సైతం ఈ ఏడాది పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సౌకర్యాన్ని ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసింది. అందులో భాగంగా పలువురు ఉద్యోగులు, అంగన్‌వాడీలు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లను తాడిపత్రి ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో వినియోగించుకున్నారు.

బుక్కరాయసముద్రం: బీకేఎస్ మండల కేంద్రంలోని సిద్దరాంపురం రోడ్డు సమీపాన ఉన్న ఆర్డీటీ బధిరుల పాఠశాలలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును నిర్వహించుకున్నారు. శుక్రవారం 39 మంది, శనివారం 278 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీఐ వెంటకేశ్వర్లు బందోబస్తు నిర్వహించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకట శివారెడ్డి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



శింగనమలలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శింగనమల: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అనంతపురం ఎంపీగా శంకరనారాయణ, శింగనమల ఎమ్మెల్యేగా వీరాంజనేయులును గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శనివారం మండలంలోని లోలూరు, శింగనమలలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించారన్నారు. పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడిపత్రిలో టీడీపీకి భారీ షాక్

- ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో ఉప సర్పంచ్‌తోపాటు 30 కుటుంబాలు చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: తాడిపత్రి మండలంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. టీడీపీని వీడి ఉపసర్పంచ్‌తో పాటు 30 కుటుంబాలు శనివారం రాత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. మండలంలోని బ్రాహ్మణపల్లి, తిమ్మేపల్లిలోని టీడీపీకి చెందిన పలువురు పార్టీలో చేరారు. తిమ్మేపల్లికి చెందిన ఉపసర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు నాగరాజు, శంకరయ్య, సంజీవ్, మధు, నారాయణ, రాకేష్, చంద్రశేఖర్ బ్రాహ్మణపల్లిలోని గోవర్ధన్‌రెడ్డి తదితరులు పేరం గోకునాథ్‌రెడ్డి, పేరం ప్రతాప్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బ్రాహ్మణపల్లికి చెందిన శివారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై పార్టీలో చేరామని వారు తెలిపారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి



వృద్ధులతో మాట్లాడుతున్న బాలా రమేష్‌బాబు



కుందనకోటలో ప్రచారం చేస్తున్న నాయకులు

యాడికి: అర్హతే ప్రామాణికంగా 58 నెలలు సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని .. పథకాలన్నీ కొనసాగాలంటే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, సీనియర్ నాయకుడు బాలా రమేష్‌బాబు, పాత పోలీస్‌స్టేషన్, అంబేద్కర్ నగర్, సీజేఎస్ మండల కన్వీనర్ శివ ప్రసాద్ ఎస్సీ కాలనీలో, కుందనకోట, గుడిపాడు, సాగర్ సిమెంట కర్మాగారం కాలనీలో వెంకటరామిరెడ్డి, దండు రాముడు, వాసు విస్తృతంగా పర్యటించారు. తాడిపత్రి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే వలంటీర్ ద్వారా పింఛన్ ఇంటి వద్దకే వస్తుందన్నారు. ఏప్రిల్ , మే నెలల్లో పింఛన్‌ఇంటికి రాకపోవడానికి చంద్రబాబు , ఆయన అనుచరులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడమే కారణమన్నారు. టీడీపీ నాయకుల మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శంకర్, మహేష్, రామాంజనేయులు రెడ్డి, ఫరూక్, పెద్దపేట లక్ష్మీదేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఇద్దరు డిబార్

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం యూజీ రెండు, ఆరు సెమిస్టర్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాస్‌కాపీయింగ్‌కు పాల్పడుతూ పట్టుబడ్డారు. దీంతో వారిద్దరినీ డిబార్ చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ జీవీ రమణ తెలిపారు. ఎస్‌ఎల్‌ఎన్ డిగ్రీ కళాశాలలో ఒక విద్యార్థిని కాలిపై సబ్జెక్టుకు సంబంధించిన అంశాలను రాసుకొచ్చి కాపీ కొడుతుండగా పట్టుకున్నారు. పరీక్షల అధికారులు ఆ విద్యార్థినిపై చర్యలు తీసుకున్నారు.

పెద్దారెడ్డి గెలుపు కోసం కుటుంబ సభ్యుల ప్రచారం



ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి



ఓటు అడుగుతున్న పెద్ద కోడలు సాయి అర్చితారెడ్డి



ప్రచారంలో పాల్గొన్న చిన్న కోడలు మౌనామృతారెడ్డి

తాడిపత్రిరూరల్: ఎన్నికల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డ పెద్దారెడ్డిని గెలిపించుకునేందుకు ఆయన కుటుంబ సభ్యులు పట్టణంలో శనివారం ప్రచారం చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, గణేష్ నగర్‌లో కుమారుడు సాయిప్రతాప్‌రెడ్డి, కమ్మవారివీధి, టైలర్స్ కాలనీల్లో కోడళ్లు సాయి అర్చితారెడ్డి, మౌనామృతారెడ్డి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించేందుకు చంద్రబాబు కూటమి పేరుతో ఎన్నికల ప్రచారానికి వస్తున్నాడన్నారు. అమలు కానీ హామీలను గుప్పిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. తాడిపత్రిలో అధికారం కోసం జేసీ కుటుంబం ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వారి మాటలను నమ్మి ఓటు వేయొద్దన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. తాడిపత్రి అభివృద్ధి ఎమ్మెల్యే పెద్దారెడ్డితోనే సాధ్యమన్నారు.